
## వలపు వాకిట నిలబడిన ఓ అమాయకురాలి కథ...




"వెరా ను! ప్లీజ్ ఒక్కసారి!" అన్నాడు సుజన్ రాత్రి రెండున్నరకి.

"ఒక్కసారి ఒక్కసారి అని నా ప్రాణాలు తీస్తున్నావ్!" అంది మోనిక కోపం నటించి అటు పక్కకి తిరుగుతూ.

"లెక్కలెందుకు! రా ముందుకు" అంటూ రాగయుక్తంగా పాడుతూ దుప్పట్లోకి లాక్కున్నాడు.

ఓ అయిదు నిమిషాల అలజడి తరువాత అలసిపోయి ఓ కాలు చేయి మీద వేసి నిద్దుర పోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆమె సృజన్ దగ్గరగా జరిగి, అల్లరిగా అతని పెదవులపై తన పెదవులను ఆనించి గట్టిగా వత్తింది.

"ప్లీజ్ నిద్రపో మై డియర్!" అంటూ జో కొడుతూ, నిద్రలోకి జారుకున్నాడు సృజన్.

"ఏయ్! మొద్దూ. అపుడే నిద్ర పోతున్నావా" అని అతని చెంపని కొరుకుతూ... "లే..." అంది.

"మోనూ! మీ ఆడవాళ్ళు 'తర్వాత' ప్రేమించడం మొదలుపెడ్తారు. కాని మగవాళ్ళు అలా కాదే..." అంటూ స్వంత

## చాలామంది జీవితాల్లో తొంగిజూసే యధార్థ గాథ!

ఫిలాసఫీ చెప్పి నిద్రలోకి జారిపోయాడు.

"సృజన్! లే ఆఫీసుకు టైమవుతుంది!" అంది మోనిక, దగ్గరకొచ్చి దుప్పటి లాగుతూ.

"లేస్తా కాని ఇంకా దగ్గరికి రా" అన్నాడు సృజన్, ఆమె నడుము చుట్టూ చేయి వేయటానికి ప్రయత్నిస్తూ.

"ఏంటీ" అంది మోనిక దూరం జరుగుతూ

"దగ్గరికి రమ్మంటుంటే" అన్నాడు.

"రాను కాక రాను! ఏంటో చెప్పు" అంది మోనిక.

"అయితే నే చెప్పను" అన్నాడు సృజన్.

"చెప్పకు దాచుకో" అంటూ వెనక్కు తిరిగి వెళ్ళబోయింది. ఆ తిరగటంలో ఆమె చీర కొంగును అందుకుని "మోనా డియర్ ఐ అడోర్ యూ" అంటూ పక్క మీదకు లాగి గట్టిగా వాటేసుకున్నాడు.

"ఐ టూ!" మత్తుగా అన్నట్టు నటిస్తూ... అతని కౌగిలి లోంచి విడిపోవడానికి ప్రయత్నించింది మోనిక. ఆది గమనించి ఆమెను మరింత పొదవి పట్టి తన పైకి లాక్కున్నాడు.


"రాత్రంతా నాతో జాగారం చేయించింది కాకుండా మళ్ళీ ప్రొద్దున కూడానా! అబ్బ వదలండి! తొమ్మిది అవుతుంది. ఆఫీసుకు టైమవుతుంది!" అంది మోనిక– గడియారాన్ని ఓ గంట వెనక్కు తిప్పిన విషయం చెప్పకుండా

అరగంట అయ్యాక అలసిపోయి, వాచీ వైపు చూసాడు. ఎనిమిదిన్నరయింది. 'అంతేనా' అంటూ మళ్ళీ ముసుగుతన్ని పడుకున్నాడు.

ఓ అరగంట తరువాత రేడియో నుండి 'సమయం పది గంటలు! ఈ ప్రసారం ఇంతటితో సమాప్తం' అని వినబడింది.

గబుక్కున బెడ్ లోంచి లేచి వంటింటిలోకి వెళ్ళి మోనిక చెవి పట్టుకొని "పిల్లా! అబద్ధాలు కూడా చెప్తున్నావా? ఐదు నిమిషాలు ఆలస్యంగా వెళ్తేనే మా బాస్‌తో చీవాట్లు తప్పవు. ఇక

(...38...వ పేజీలో)



# లవ్ స్టోరీ

## వెన్నెలకంటి వసంతసేన

(35వ పేజీ తరువాయి)

ఎలాగూ ఈ రోజుకు ఆఫీసుకు వెళ్ళే పని లేదు. నీ పని చెబుతానుండు" అన్నాడు కసిగా ఉక్రోషంగా.

"వ్వే..వ్వే..వ్వే..." అంటూ నాలుక బయటపెట్టి వెక్కిరిస్తూ "ఎలా చెపుతావో చెప్ప చూద్దాం!" అంది.

"ఫైలు విప్పి, ఫ్లాప్స్ తీసి – పెన్ క్యాప్ విప్పి..."

"స్టాప్... స్టాప్... ద్వంద్వార్థం మాటలొద్దు గానీ– ఐ యామ్ సారీ. ఈ రోజంతా నువ్వేం చెప్తే అది చేస్తా. సరేనా..." బుజ్జగిస్తున్నట్టు అంది సృజన.

ఓ క్షణం ఆలోచించి "సరే. చెప్తా. మరి నువ్వు కాదనకూడదు" అన్నాడు.

"కాదనను ప్రామిస్!" అంటూ అతని చేతిలో తన చేయి వేసి గిల్లింది.

ఆమె చేతిని అలాగే పట్టుకుని ఆమె చేతి గోళ్ళకు వున్న మెరూన్ కలర్ నెయిల్ పాలిష్ చూస్తూ "కంబైన్డ్ బాత్ తీసుకుందాం" అన్నాడు– 'ఏమంటుందో' అన్న సందేహంతో.

"ఆశ... 'చికెన్ ఫ్రైడ్ రైస్' తిందామన్నంత ఈజీగా చెప్తున్నావ్! నేను స్నానం చేసేసాను. వంట కూడా చేసాను. మీరు త్వరగా తయారైతే, మోర్నింగ్షోకి వెళ్ళి... తరువాత..."

"...నా ప్రపోజల్కు ఒప్పకుంటానన్నావ్గా" అంటూ బ్రతిమాలటం మొదలుపెట్టాడు. ముందు మంచి బాలుడులా కాళ్ళు పట్టుకున్నాడు. తరువాత మోకాళ్ళు నిమిరాడు. ఆపైన నడుము పట్టుకుని బ్రతిమాలాడు. లేచి నిలబడి మెడ క్రింద చేతులు వేసి బ్రతిమాలటం మొదలు పెట్టేసరికి ఇక తను కూడా టెంప్ట్ అయి "తలుపులు తీసి వున్నాయి! ఎవరైనా చూస్తారు" అంది – కాస్త బింకం సడలిస్తూ.

"చూడనీ నా భార్య నా యిష్టం"

మోనికకు ఒప్పకోక తప్పలేదు.

అయిష్టం నటిస్తూ వెళ్ళి తలుపులు వేసింది.

ఆమె పూర్తిగా వెనుదిరక్కుండానే వెనుక నుండి వేగంగా వెళ్ళి ఆమెను ఎత్తుకొని బాత్రూమ్లో నిలబెట్టి షవర్ ఆన్ చేశాడు.

కొద్దిసేపట్లో వాళ్ళిద్దరూ వివస్త్రలుగా మారారు.

నీటి బిందువులు వారి శరీరాలపై ముత్యాల్లా ప్రకాశిస్తూ పూర్తిగా తడిపేస్తున్నాయి.

ఆమె శరీరంపైన అతని నాలుక పున్నమి నాగులా పాకుతూంది. ఒళ్ళంతా ముద్దాడుతూ నీటి బిందువులని పీలుస్తున్నాడు. పెదవులు చీకటి స్థానాల్ని స్పృశిస్తోంటే తమకంతో మరింత హత్తుకుపోయింది.

ఎలాగో స్పృహలోకి వచ్చి అతని ఒళ్ళంతా సబ్బు రాసి నీళ్ళు పోసింది.

అతను కూడా ఆమె తనువంతా సబ్బు రాసాడు. గుండ్రని భుజం మీదుగా అతని చేతులు క్రిందకి వెళ్ళి ఆమె మెత్తని జఘనాలను తాకాయి. ఆమె నిలువెత్తు అందాల్ని చూసి నిగ్రహించుకోలేక ఆమెను గట్టిగా పెనవేసుకున్నాడు. ఇద్దరూ నేల మీద జారిపోయారు. పై నుంచి షవర్ పడుతూనే వుంది.

****

సాయంకాలం ఏమీ ఉబుసుపోక వార పత్రికను తిరగేస్తున్న మోనిక ఆలోచనలు అకస్మాత్తుగా సృజన్ మీదకు వెళ్ళాయి. తను పుట్టింటికి వచ్చి నెల రోజులు అయ్యింది. పెళ్ళి అయినప్పటి నుండి సృజన్ను విడిచి ఒక్క రోజు కూడా వుండలేదు. ఒక్క రోజు తల్లిని చూడటానికి అని వచ్చింది. తల్లి ఆరోగ్యం బాగా లేకపోవటం వల్ల ఇన్ని రోజులు వుండాల్సి వచ్చింది. ఇప్పడిప్పడే తల్లి కోలుకుంటూంది. అలాంటి పరిస్థితుల్లో వెంటనే తల్లిని విడిచి వెళ్ళలేకపోయింది. సృజన్ వారానికోసారి వస్తూనే వున్నాడు. అయినా తన శరీరం ఇక్కడ వున్నా తన మనస్సు మాత్రం ప్రతి క్షణం సృజన్ గురించే ఆలోచిస్తుంది.

'ఏం చేస్తున్నాడో? ఈ టైమ్కు ఆఫీసు నుంచి వచ్చేసి వంటింట్లో కుస్తీ పడుతున్నాడేమో! నన్ను విడిచి ఒక్క రోజు కూడా వుండలేడు! ప్రతి క్షణం చిన్న పిల్లాడిలా కొంగు పట్టుకుని తిరుగుతాడు. ఛి...ఛి...ఫి' అనుకుంది. 'అయినా నేను నెల రోజుల నుంచి ఊళ్ళో లేనుగా! విరహవేదనను భరించలేక పర స్త్రీ పొందు కొరకు ప్రాకులాడుతున్నాడేమో' అనుకుంది.

అసలు అనుమానం అంటూ రానే కూడదు. ఇక వచ్చిందంటే అది బీజంలా మొలకెత్తి మహా వృక్షమై కూర్చుంటుంది. మోనిక విషయంలో కూడా అదే జరిగింది. రోజులు గడిచే కొద్దీ ఆమెకు భర్త మీద అనుమానం ఎక్కువ అయ్యింది.

అనుమానం ధాటికి తట్టుకోలేక "ఇంకో రెండు రోజులాగవే" అని తల్లి అంటున్నా వినిపించుకోలేదు. "అమ్మా! నీ ఆరోగ్యం పూర్తిగా బాగయ్యింది కదా. మా వారికి కష్టం అవుతుంది. నే వెడతా" అని ఆ మర్నాడే ప్రయాణం కట్టింది.

బస్లో అంతా ఆమె ఊహలలో సృజన్ ఎవరి కౌగిట్లోనో కరిగిపోతున్నట్టు, హాయిగా ఎంజాయ్ చేస్తున్నట్టు ఊహించుకునే సరికి కళ్ళలోకి నీళ్ళు ఉబికి వచ్చాయి.

ఉక్రోషంగా దుఃఖాన్ని ఆపుకుంటూ బస్టాండు నుండి ఇంటికి వచ్చి తమ పోర్షన్ తలుపు తట్టబోయింది.

లోపల నుండి ఎవరిదో సంభాషణ వినబడుతూంది.

తలుపు కొట్టే ప్రసక్తి మాని ఏమ్మాట్లాడుతున్నారో అని చెవులు రిక్కించి వినసాగింది.

"డార్లింగ్ ఐ లవ్ యూ!"

"ఐ టూ డియర్ స్మృతి"

"అబ్బ నిన్ను విడిచి నేను వుండలేనని తెలిసి కూడా ఇన్ని రోజులు నన్ను విడిచి వెళ్ళావ్! నీవు లేకుండా నేనిక్కడ ఎలా వుండగలను చెప్ప! నే చేసే ప్రతి పనిలో... నా ప్రతి ఆలోచనలో నీనే చోటు చేసుకున్నావని నీకెలా చెప్పను!"

మాటలు వింటున్న కొద్దీ నిగ్రహాన్ని కోల్పోసాగింది మోనిక.


"కమాన్ డియర్... నాకు మూడొచ్చేసింది! త్వరగా రా! ఇక నేను ఆగలేను!...

మాడు బ్రద్దలు కొడ్తా'

అనుకుంటూ దడ దడ తలుపు బాదింది.

లోపల గదిలో ఒక్కసారి నిశ్శబ్దం...

కిటికీ తలుపు కాస్తతెరుచు



కుంది. సృజన్ కన్పించాడు. గుమ్మం బయట నిల్చున్న మోని కను చూడగానే... "అర్రే... సువ్వా... డార్లింగ్... ఒక్క క్షణం..."


తలుపు తీసిన సృజన్‌ను నెట్టు కుంటూ గదిలోకి విసురుగా వెళ్ళింది. ఆమె కళ్ళు ఆత్రుతగా స్మృతి కోసం వెతుకుతున్నాయి. ఎవరూ కన్పించక పోవడంతో కొద్దిగా తడబడిందామె. కాని సోఫాలో పడి వున్న తన ఫోటోను చూస్తూనే ఆమె పెదవులు విచ్చు కున్నాయ్. కొద్ది కొద్దిగా అర్థం అయింది భర్త మిమిక్రీ బాగా చేస్తాడని గుర్తురాగానే. మనసు దూది పింజలా తేలిగ్గా అయిపో వడంతో హాయిగా ఊపిరి పీల్చు కుని... వెనుదిరిగి చూసింది.

అల్లరిగా నవ్వుతూ నిల్చుని వున్న సృజన్‌ను చూసి "యూ... నాటీ... ఇంతసేపు నువ్వు మాట్లాడుతున్నది నా ఫోటో తోనా! నేనెంత కంగారుపడిపో యానో తెల్సా" అంటూ గుండెల మీద వాలిపోయింది. మోనికను మరింత గట్టిగా గుండెలకు హత్తు కుంటూ... "మోనూ డార్లింగ్! నీ జ్ఞాపకాల్తోనే రొమాన్స్ చేస్తు న్నాను. అయినా మరొకరి ఊహ నేను భరించలేను. అసలెలా అను కున్నావ్ నా గురించి నువ్వు?" ఆర్ద్రంగా అన్నాడు.అతని కళ్ళ లోకి 'క్షమించవా' అన్నట్టు చూసింది.

"సరే... సరే చేసిందానికి శిక్షగా ఈ రాత్రి నీకు బెడ్ రెస్ట్ కాన్సిల్... కనుక... పోయి స్నానం చేసిరా. బాగా అలసి పోయి వుంటావ్ ప్రయాణంతో" అంటున్న సృజన్‌ను మనసారా ముద్దు పెట్టుకుంటూ బాత్రూ మ్‌లోకి వెళ్ళింది మోనిక.

ఆమె వెళ్ళి బోల్టు వేసుకున్న దని నిశ్చయించుకున్నాక, వంగి మంచం క్రింద వున్న కాలింగ్ స్మృతిని 'తొందరగా వెళ్ళు' అని గుమ్మం దాటిస్తూ ... 'ఉఫ్' అంటూ రిలీఫ్‌గా ఊపిరి పీల్చు కున్నాడు. ●

# చచ్చి సాధించిన భర్త





ఆమె పేరు నెల్లీ స్మిత్. బహు నెమ్మదస్తురాలు. ఉత్తమ ఇల్లాలు. ఆమె నివసిస్తున్న ఇంటి చుట్టుప్రక్కల వున్న వారందరూ ఆమెను అభిమానిస్తారు. నెల్లీకి శత్రువు లెవ్వరూ లేరు. ఎవరికీ ఏ అపకారమూ చెయ్యని ఉత్తమురాలైన ఆమె ఈ మధ్య ఉరిపోసుకుని చనిపోయింది. అందుకు కారణం ఏమిటో తెలిస్తే మనం ఆశ్చర్యపోతాం! నెల్లీ మరణా నికి కారణం ఓ రామచిలుక!

నెల్లీ భర్త పరమ దుర్మార్గుడు... అతను రోజూ నెల్లీని అనేక దుర్భా షలతో వేధించేవాడు. ఆ కారణంగా ఆమెను దారుణమైన తిట్లు తిట్టే వాడు. సంవత్సరం క్రిందట అతను చనిపోయాడు. అతగాడు తిట్టిన తిట్లు అన్నిటినీ, అతని పెంపుడు చిలుక కంఠోపాఠం పట్టింది! నెల్లీ భర్త మరణించిన తర్వాత, ఆ తిట్ల కార్య క్రమాన్ని చిలుక అందుకొంది. ప్రతీ రోజూ గంటల తరబడి నెల్లీని ఆ చిలుక తిట్టసాగింది!

ఆమె ఇంట్లో చేసే ప్రతి పనికీ వంకలు పెట్టేది ఆ చిలుక. పదే పదే ఆమెను హేళన చేసేది. ఇంగ్లాండులో నివశించే 58 సంవత్సరాల నెల్లీకి, భర్త పోరు తప్పినా చిలుక పోరు తప్పలేదు!

"లావుగా వున్నావే, ముసలిదానా!"

"ఆవు బలిసినట్టు బలిశావ్!"

"ముసలి పీనుగా!"


–ఇవీ మచ్చుకు కొన్ని – ఆ చిలుక నెల్లీని అనే పరుష వాక్యాలు! తర చుగా ఆ పక్షి, నెల్లీ ఫర్నిచర్‌ను ముక్కుతో పొడిచి, కాళ్ళతో ఎగిరె గిరి తన్ని పాడు చేసేది! ఆమె ఖరీదైన, అందమైన దుస్తుల్ని ముక్కు తోనూ, కాళ్ళ గోళ్ళతోనూ బదాబద లుగా చీల్చి చండాడేది! ఆమె ఇంటికి ఎవరైనా అతిథులు వచ్చినప్పుడు, వాళ్ల ముందు నెల్లీని దారుణమైన తిట్లతో అవమానపరిచేది.

నెల్లీ భర్త ఒక సాడిస్ట్. అతనికి ఎన్నో వ్యసనాలు వున్నాయి. వాటి వల్ల తాను చనిపోతానని అతనికి తెలుసు. చచ్చి కూడా భార్యను సాధించడం కోసం, తన పెంపుడు చిలుకకు తిట్ల దండకాన్ని నేర్పాడు. భార్యను తిట్టి పోసే విధంగా చిలుకకు తీర్ఫదుసు ఇచ్చాడు!

– కొడిమెల

COURTESY: SUN ■

## పంది కడుపున ఏనుగు



–శర్మ సిహెచ్.

పంది కడుపున పంది పిల్ల పుడితే వింతేమీ లేదు కానీ, ఏనుగు పిల్ల పుడి తేనే ఆశ్చర్యపోవాలి. అవును– నిజంగానే పుట్టింది. నాగాలాండ్ రాష్ట్రంలోని కోహి మాలో ఇటీవల ఒక పంది తన అయిదు పిల్లలతో పాటు గునగునలాడే ముచ్చటైన ఓ ఏనుగు పిల్లకు కూడా జన్మనిచ్చింది. ఆ ఏనుగు పిల్లను స్థానిక పశువుల ఆస్పత్రిలో ప్రదర్శనగా వుంచడంతో జనం తండోపతండాలుగా వచ్చి చూసిపోతున్నా రుట.